షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక



వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయనున్న టిఫెన్ మరియు మినీమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కల్గిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.

Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 280 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 25 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 279 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 24 August 2024 PAGES : 8 PRICE : 5/-




## ఢిల్లీకి వచ్చిన ప్రధాని మోదీ

- గత 45 ఏళ్లలో పోలాండ్‌లో పర్యటించిన భారత ప్రధాని మోదీయే కావడం విశేషం
- భారత సంతతి ప్రజలను కలుసుకుని భారతదేశ ప్రగతి, వసుధైక కుటుంబం ఫిలాసఫీపై చర్చించారు
- రష్యాతో యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారులకు జెలెన్స్కీతో కలిసి నివాళులు అర్పించారు

### గ్రామ సచివాలయ ఉద్యోగులకు

# సర్కార్ గుడ్ న్యూస్

- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలను విడుదల చేసిన ప్రభుత్వం
- ఈ నెల 27లోగా బదిలీలకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలి
- 29,30 తేదీల్లో బదిలీలకు కౌన్సిలింగ్
- బదిలీ అయిన ఉద్యోగులకు టీటీఏ గానీ మరే ఇతర ప్రయోజనాలు కూడా లభించవు.



**అమరావతి**

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల బదిలీలకు సంబంధించి శుక్రవారం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాల స్థాయిలోనే బదిలీలకు అవకాశం కల్పిస్తోంది. బదిలీ కోరుకుంటున్న ఉద్యోగులు ఈ నెల 27లోగా అధికారిక వెబ్ సైట్ లో లాగిన్ లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్ లైన్ ద్వారా వచ్చిన ధరఖాస్తులను కలెక్టర్ లు పరిశీలించి వాటిని ప్రాధాన్యత కేటగిరీల వారీగా విభజిస్తారు. ఈ నెల 29, 30 తేదీల్లో బదిలీల కౌన్సిలింగ్ కు దరఖాస్తు చేసుకున్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు హాజరు కావాల్సి ఉంటుంది. పాలనా కారణాలు ఉంటే ఏ ఉద్యోగినైనా తప్పనిసరిగా బదిలీ చేసే అధికారం కూడా కలెక్టర్ లకు ఉంటుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. అలాగే ఏసీబీ, విజిలెన్స్ కేసులు ఉన్న ఉద్యోగులను బదిలీలకు అనర్హులుగా పేర్కొంది. బదిలీ అయిన ఉద్యోగులకు టీటీఏ గానీ మరే ఇతర ప్రయోజనాలు కూడా లభించవు. ఏ ఉద్యోగీ తమ స్థానిక గ్రామ, వార్డుల్లో పోస్టింగ్ కోసం దరఖాస్తు - మిగతా3లో



### ఆరోగ్యశాఖను అనారోగ్య శాఖగా

# వైసీపీ మార్చింది

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆరోపణలు
- ఆరేళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో డీవీసీ హాస్పిటల్ ముందుంది
- ప్రతి నియోజకవర్గంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది
- మానసిక సమస్యలు ఉన్నవారు సమాజానికి ప్రమాదకరం

**గుంటూరు జిల్లా:**

ఆరోగ్యశాఖను అనారోగ్య శాఖగా వైసీపీ ప్రభుత్వం మార్చిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆరోపణలు చేశారు. ప్రజల ఆదరాభిమానాలు ఉంటేనే రాజకీయాల్లో గెలుపు సాధ్యమవుతుందని తెలిపారు. ఆదర్శ రాజకీయాలు చేసే నాయకుల్లో ధూళిపాళ్ల ముందుంటారని తెలిపారు. కోవిడ్ సమస్యలను అధిగమించి - మితా3లో

# బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ప్రమాదం



- ఆరా తీసిన సీఎం చంద్రబాబు
- సైన్స్ ల్యాబ్‌లో ప్రమాదకర వాయువులు విడుదల
- 24 మంది విద్యార్థులకు అస్వస్థత
- బాపట్ల ఆసుపత్రికి తరలించిన సిబ్బంది
- ప్రాణాపాయం లేదన్న వైద్యులు
- దాక్టర్లతో మాట్లాడిన సీఎం చంద్రబాబు

# ఆయన తీరు శవాలపై పేలాలు ఏరుకుంటున్నట్టుగా ఉంది

- మృతుల కుటుంబాల దగ్గరకు వెళ్లి జగన్ నవ్వుతారన్న అనిత
- ఫార్మా కంపెనీ ప్రమాదం పరిహారంపై జగన్ మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శ
- ఎల్జీ పాలిమర్స్ బాధితులకు ఇంకా పరిహారం అందలేదని మండిపాటు



**అమరావతి**

వైసీపీ అధినేత జగన్ పై ఏపీ హోంమంత్రి అనిత తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ వ్యవహరిస్తున్న తీరు శవాలపై పేలాలు ఏరుకుంటున్నట్టుగా ఉందని మండిపడ్డారు. మృతుల కుటుంబాల దగ్గరకు వెళ్లి నవ్వుతారని, క్షతగాత్రుల వద్దకు వెళ్లి సరదాలు చేస్తారని ఎద్దేవా చేశారు. అచ్యుతాపురం ఫార్మా కంపెనీ ప్రమాదం పరిహారంపై జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అనిత అన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన - మిగతా3లో

# జైలు నుంచి పిన్నెల్లి విడుదల..



- మాచర్లకు పయనం
- పిన్నెల్లికి నిన్న బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు
- నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి కాసేపటి క్రితం విడుదల
- స్వాగతం పలికిన కాకాణి, అనిల్ కుమార్ యాదవ్



### మైనారిటీలను లక్ష్యంగా చేసుకోవడం, బుల్డోజర్లను ఉపయోగించడం ఆందోళనకరం

- 'ఒకరి ఇంటిని కూల్చివేయడం. వారి కుటుంబాన్ని నిరాశ్రయులను చేయడం అమానవీయం, అన్యాయం.
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనారిటీలపై పదే పదే దాడులు జరుగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

# డిసెంబర్ 1 నుంచి అమరావతి నిర్మాణ పనులు

- కృష్ణా జిల్లా కంకిపాడులో క్రెడాయ్ సౌత్ కాన్-2024 సదస్సు
- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నారాయణ
- నాలుగేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తవుతుందని వెల్లడి
- బిల్డర్లకు సత్వరమే అనుమతులు మంజూరు చేసేందుకు ఓ సాఫ్ట్ వేర్ ను తీసుకువస్తామని వెల్లడి



**అమరావతి**

వైసీపీ ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడి అమరావతిని నిర్వీర్యం చేసిందని ఏపీ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. 2014-19మధ్య గత టీడీపీ ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి రూ.41వేల కోట్లతో టెండర్లు ఇచ్చామని, 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ వాటిని నాశనం చేసి కూర్చుందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఆయన పలు విషయాలు వెల్లడించారు. ఇవాళ కృష్ణా జిల్లా కంకిపాడులో క్రెడాయ్ సౌత్ కాన్-2024 సదస్సు ప్రారంభం కాగా... ముఖ్య అతిథిగా మంత్రి నారాయణ విచ్చేశారు. ఈ సందర్భంగానే - మిగతా3లో

# డిసెంబర్ 1 నుంచి అమరావతి నిర్మాణ పనులు

-మొదటిపేజీ తరువాయి

ఆయన పైవ్యాఖ్యలు చేశారు. ఇక, నిర్మాణ రంగ అభివృద్ధికి అధికారులతో సమీక్షిస్తున్నామని పేర్కొన్నారు. సింగిల్ విండో అనుమతుల విధానానికి తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి నారాయణ చెప్పారు. బిల్డర్లకు సత్వరమే అనుమతులు మంజూరు చేసేందుకు ఓ సాఫ్ట్ వేర్ ను తీసుకువస్తామని వెల్లడించారు. అమరావతి పనుల కోసం తాజాగా రూ.5వేల కోట్లు ఖర్చు చేసినట్లు నారాయణ తెలిపారు. రూ.36కోట్లతో రాజధాని ప్రాంతంలో కంపచెట్లు తొలగింపు చేపట్టామని, ఇప్పటికే 50శాతం పనులు పూర్తయినట్లు ఆయన వెల్లడించారు. గత టీడీపీ ప్రభుత్వంలో అమరావతిలో నాలుగు నర్సరీలు ఏర్పాటు చేశామని, వాటిని పట్టించుకోకపోవడంతో చెట్లు భారీగా పెరిగినట్లు మంత్రి చెప్పారు. రాజధాని ప్రాంతంలో నాలుగు పార్కులు అభివృద్ధి



చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. శాఖమూరు సెంట్రల్ పార్కు 300ఎకరాల్లో, అనంతవరం రీజినల్ పార్క్ 35ఎకరాలు, మల్కాపురం పార్కు 25ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు వాటర్ లేక్‌లు సైతం డెవలప్ చేస్తున్నామన్నారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్‌కు రెండు వైపులా బఫర్ జోన్ వస్తుందని, అక్కడ ట్రీ ప్లాంటేషన్ కూడా చేస్తామని తెలిపారు. అమరావతిలో మంచి వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పొంగూరు వెల్లడించారు. ఇప్పటివరకు చేసిన పనులతో టెండర్లు ఆపేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. అమరావతి పనులు డిసెంబర్ మొదటి వారం నుంచి మొదలుపెట్టే అవకాశం ఉన్నట్లు చెప్పుకొచ్చారు. రాజధాని నిర్మాణం ఆగిపోయి ఏదేళ్లు గడిచిపోయిందని, శాఖమూరిలోని అంబేడ్కర్ స్మృతి వనం అంశంపై సీఎం చంద్రబాబుతో మాట్లాడాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. అంబేడ్కర్ స్మృతి వనం కోసం గతంలో టెండర్లు పిలిచామని, కొంతవరకు పనులు జరిగాక వైసీపీ ప్రభుత్వం వాటిని ఆపేసిందని మంత్రి నారాయణ చెప్పారు.

# పుంగనూరు 982 ఎకరాల భూములు స్వాహా


**తిరుపతి :** అది వ్యవసాయానికి పనికి రాని భూమి.. అక్కడ పిచ్చి మొక్కలు తప్ప మరేమీ వచ్చే పరిస్థితి లేదు.. వర్షాలు లేక అక్కడ ఉండే జంతువులకు సైతం నీరు లేదు..ఆ చుట్టు పక్కల ఉన్న గ్రామాలు సైతం గోవులను ఆ ప్రాంతంలోకి తీసుకురారు. అలాంటి అడవి ప్రాంతంలో వ్యవసాయం రైతులకు ఏకంగా 982.48 ఎకరాలు ప్రభుత్వ అధికారులు అప్పగించారు.చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం రాగానిపల్లి పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 22లోని సుమారు 982.48 ఎకరాల భూమి ఉంది. ఇది సాగు భూమి కాదు. 1907లో అప్పటి జమీందార్ మహదేవరాయులు పేరు పైన ఉండేది. 1948లో వచ్చిన ఎస్టేట్ రద్దు చట్టం ప్రకారం ఒక వ్యక్తిపై అంత భూమి ఉండకూడదని చట్టం ప్రకారం దానిని ప్రభుత్వం విలీనం చేసుకుంది. ఆ భూమి తమ భూమి తమకు అప్పగించాలని 1958లో జమీందార్ మహదేవరాయులు కొడుకు శంకర్ రాయల్ అప్పటి అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనిని పరిశీలించి 1958 ఫిబ్రవరి 20న రఫ్ (చిత్తు) పట్టాను అప్పటి అధికారులు మంజూరు చేశారు. ఆ తరువాత 1977లో శంకర్ రాయల్ కు ఇచ్చిన రఫ్ పట్టాను ప్రభుత్వం రద్దు చేసి.. అటవీ భూమి గా మార్పు చేశారు. నాటి నుంచి 2022 వరకు అది అడవీ భూమి గా ఉండేది,2019లో వైసీపీ ప్రభుత్వం ఘన విజయం సాధించింది. అప్పట్లో పుంగనూరు నియోజకవర్గం ఎమ్మెల్యే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించారు. 2022 సమయంలో అధికారులు మంత్రి ఇలాకాలో 1978 నుంచి అటవీ భూమిగా ఉన్న 982.48 ఎకరాలు వ్యవసాయం చేసే రైతుల పేరుతో మారిపోయింది. ఇక్కడ నేటికి ఎలాంటి వ్యవసాయం కాదు... ఆ ప్రాంతానికి వెళ్లేందుకు సైతం మార్గం లేదు. పైగా ఆ ప్రాంతంలోకి ఎవరు రాకుండా చుట్టూ ట్రెంచ్ వేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ భూమి విషయం వెలుగులోకి రావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా పరిగణించారు. దీనిపై విజిలెన్స్ విచారణ కు ఆదేశించారు.రాగానిపల్లి పంచాయితీ పరిధిలోని అడవి భూమిపై విజిలెన్స్ విచారణ ప్రారంభమైన నేపథ్యంలో కొందరు కోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టులో కూడా విచారణ సైతం జరుగుతుంది. ఈ తరుణంలో అప్పటి సబ్ కలెక్టర్ మదనపల్లిలో ఉండేది. ఈ భూముల విషయం వెలుగులోకి వచ్చిన కొద్ది రోజుల్లో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీనిని



తీవ్రంగా పరిగణించిన సీఎం దీనిపై విచారణకు ఆదేశించారు. ఇక చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో జరిగిన అటవీ భూమిపై విజిలెన్స్ అధికారులు విచారణ పూర్తి చేసి ప్రాథమిక నివేదిక ఇచ్చారని సమాచారం. అయితే ఇందులో మొత్తం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులకు అప్పగించారని నివేదికలో ఇచ్చారని మీడియాలో వైరల్ గా మారింది. దీనిపై గతంలో కూడా పెద్దిరెడ్డి కుమారుడు ఎంపీ మిథున్ రెడ్డి ఓ సందర్భంలో మీడియాలో మాట్లాడుతూ తాము వద్ద భూమి ఉంటే తీసుకోవచ్చని అన్నారు. ఇటీవల మాట్లాడుతూ తమ పై తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్న మూడు ఛానెల్స్ పై కోర్టులో పరువు నష్టం దావా వేసినట్లు తెలిపారు.చాల సంవత్సరాలుగా వివాదం జరుగుతున్న పుంగనూరు రాగానిపల్లి పంచాయతీ 928.48 ఎకరాల భూమికి సంబంధించి 2022 ఫిబ్రవరి 28న అప్పటి చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్, సెటిల్ మెంట్ అధికారి... ప్రస్తుత తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్లుకు సెటిల్ మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ ఆదేశాలు జారీ అయ్యాయి. దీనిపై ఏ పరిశీలన చేసారో ఏమో కాని ఆ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించి పెద్దిరెడ్డి అనుచరులుగా చెప్పుకునే కొందరు పేరుపై 2023లో అప్పటి జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, పుంగనూరు తాహసిల్దార్ సీతారామ్ మార్పు చేసి 30 సబ్ డివిజన్లుగా విభజించి 28 మందికి కేటాయించారు. ఇది ఆన్ లైన్ లో సైతం మారిపోయింది. అప్పట్లో వీటి పనులు చేసిన అధికారులు నేడు కూటమి ప్రభుత్వం లో సైతం కీలక పదవుల్లో పని చేస్తున్నారు. అయితే వీరిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది.. ఆ భూమిని ఏమి చేస్తుంది.. పెద్దిరెడ్డిని ఎలా ఎదుర్కొంటారు అనేది వేచి చూడాలి.

# ఉద్యోగ సంఘాలు పేరిట పన్నాగాలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మార్గదర్శకాలు జారీ చేసింది. ఐదేళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగులకు స్థాన చలనం కల్పించాలని నిర్ణయించింది. ఉపాధ్యాయులు, వైద్యులు మినహా అన్ని ప్రభుత్వ శాఖల్లో పాతుకుపోయిన ఉద్యోగులకు స్థాన చలనం కలిగించాలని నిర్ణయించింది. దీనికి విరుగుడుగా ఉద్యోగులు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు.ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్లకు ఇచ్చిన మినహాయింపులను అడ్డు పెట్టుకుని పనిచేసే చోట నుంచి బదిలీ కాకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇలా ప్రతి మండలం, తాలుకా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రకరకాల క్యాడర్లలో ఉద్యోగులు తాము ఏదొక ఉద్యోగ సంఘానికి ప్రతినిధులమని చెప్పుకుంటూ బదిలీలను తప్పించుకోడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వాలు మారినా ఏ పని చేయకుండా పైరవీలు చేసుకుంటూ కాలక్షేపం చేసుకునే నాయకులు, వారికి అనుచరులుగా చలామణీ అయ్యే ఉద్యోగులు ఇలా బదిలీల నుంచి తప్పించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు.రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల్లో ఆఫీస్ బేరర్లుగా ఉన్నవారికి బదిలీల నుంచి 9 ఏళ్ల మినహాయింపు ఉంటుంది. ఈ నిబంధన దుర్వినియోగం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. గురువారం ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాల్లో గుర్తింపు సంఘాలకు సంబంధించిన పలు నిబంధనల్ని జీఏడి సర్వీసెస్ అధికారులు విడుదల చేశారు.జీఏడి సర్వీసెస్ గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలు సాధారణ బదిలీల నుంచి మినహాయింపు కోరడానికి సంబంధించిన నియమ నిబంధనలు తెలపాల్సి ఉంటుంది. ఉద్యోగ సంఘాల ఓటర్ల జాబితాను అందచేయడంతో పాటు ఓటర్ల జాబితాలో మినహాయింపు కోరిన ఉద్యోగి పేరు సదరు సంఘం ఓటర్ల ఉన్నట్టు ధృవీకరించాలి.గుర్తింపు ఉద్యోగుల సంఘం నియమనిబంధనల్లో సదరు పదవికి బదిలీ మినహాయింపు వర్తిస్తుందో లేదో ధృవీకరించాలి. సంఘం కార్యనిర్వాహకుల ఎన్నికకు సంబంధించిన ప్రొసీడింగ్స్ సమర్పించాలి. ఎన్నికల నోటిఫికేషన్, ఎన్నికల అధికారి ధృవీకరణలు అందచేయాలి.




కో ఆప్టెడ్ మెంబర్లకు జనరల్ బాడీ మీటింగ్ తీర్మానం అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలు 100కు పైగా ఉన్నాయి. ఇవి కాకుండా రాష్ట్రస్థాయిలో మరో రెండు సంఘాలుంటాయి. వారి శాఖల అసోసియేషన్లలో చోటు దొరకని వారు ఈ రెండు సంఘాల్లో చేరి పోవడం రివాజుగా మారింది.ఒకేచోట ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకుని వివిధ సంఘాల్లో ఆఫీస్ బేరర్లుగా చేరిపోయి, బదిలీల నుంచి తప్పించుకోడానికే ఈ సంఘాల సభ్యత్వాలు పనిచేస్తున్నాయి. సాధారణ బదిలీకి ఐదేళ్లు, ఆఫీస్ బేరర్లకు వచ్చే మినహాయింపు 9 ఏళ్లు కలిపి 14 ఏళ్ల పాటు బదిలీల్లేకుండా ఒకేచోట పనిచేస్తున్నారు.ఇందులో ఎంతమంది నిబంధనల ప్రకారం ఆఫీస్ బేరర్లుగా నియమితులయ్యారో వారికి మాత్రమే ఆ 9 ఏళ్ల మినహాయింపు నిబంధన వర్తించేలా ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది. సాధారణ బదిలీల మార్గదర్శకాల్లో కూడా ఆఫీస్ బేరర్ల జాబితా సంబంధిత జిల్లాల కలెక్టర్ల నుంచి మాత్రమే హెచ్ఓడిలకు రావాలని జీఏడి ఉత్తర్వుల్లో ఆదేశించారు.రాష్ట్రస్థాయి సంఘాల ఆఫీస్ బేరర్ల జాబితా సాధారణ పరిపాలనా శాఖ నుంచి మాత్రమే సంబంధిత బదిలీ అథారిటీకి రావాల్సి ఉంటుంది. అలా వచ్చిన జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని ఉత్తర్వుల్లో జీఏడి సర్వీసెస్ కార్యదర్శి పోలా భాస్కర్ ఆదేశించారు.రాష్ట్రంలో ప్రతి తాలూకా స్థాయిలో 15 నుంచి 18 మంది ఆఫీస్ బేరర్స్ ఉండొచ్చు. సగటున ఒక్కో జిల్లాలో 7 - 8 తాలూకాలు ఉన్నాయి. అంటే బదిలీలు తప్పించుకునే వారి సంఖ్య తాలుకాకు 120వరకు ఉంటుంది. జిల్లాకు 960మంది ఇలా బదిలీ నుంచి తప్పించుకుంటారు. ఇక జిల్లా స్థాయిలో 25 బేరర్స్ ఉంటారు. 26జిల్లాల్లో 650మంది ఉద్యోగులకు ఈ మినహాయింపు ఉంటుంది. రాష్ట్ర స్థాయిలో మరో 25-30మంది ఉంటారు.ఉద్యోగుల్లో దాదాపు 1500మందికి పైగా బదిలీ నుంచి మినహాయింపు కోరనుండటం, ఏళ్ల తరబడి అయా శాఖల్లో పాతుకుపోయి వాటిని శాసించడంపై ఉద్యోగుల్లో అసహనం వ్యక్తం అవుతోంది. ఇక కొన్ని సంఘాల నాయకులు అసలు పనిచేయకుండా ఎప్పుడూ జిల్లా పర్యటనలు, ఢిల్లీ పర్యటనలు, సచివాలయాల్లో చక్కర్లు కొడుతుంటారనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర స్థాయి పదవుల్లో ఉన్న వారికి విధుల నుంచి మినహాయింపును అడ్డం పెట్టుకుని జల్సా చేస్తుంటారు. ప్రభుత్వం కూడా వీరిని కట్టడి చేయలేకపోతుందనే విమర్శలున్నాయి.

## ఆయన తీరు శవాలపై పేలాలు ఏరుకుంటున్నట్టుగా ఉంది: అనిత

-మొదటిపేజీ తరువాయి

17 మంది మృతుల కుటుంబాలకు, 36 మంది క్షతగాత్రులకు ఆర్టీజీఎస్ ద్వారా పరిహారం పంపించినట్టు చెప్పారు. వైసీపీ హయాంలో చోటుచేసుకున్న పాలిమర్స్ ప్రమాదంలో 15 మంది మృతి చెందగా... ఇప్పటికీ ముగ్గురు మృతుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం అందలేదని దుయ్యబట్టారు. ఎల్జీ పాలిమర్స్ కంపెనీ వద్ద వైసీపీ ప్రభుత్వం తీసుకున్న రూ. 150 కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో చెప్పాలని డిమాండ్ చేశారు. రియాక్టర్లు పాడైనప్పుడు ఆయా సంస్థల యాజమాన్యాలు వెంటనే స్పందించి రిపేర్లు చేయిస్తే ప్రమాదాలు జరగవని... ఒక్కో రియాక్టర్ మరమ్మతుకు రూ. 10 లక్షల నుంచి రూ. కోటి వరకు ఖర్చవుతుందని చెప్పారు. ప్రమాదాలు పునరావృతం కాకుండా రాష్ట్ర స్థాయిలో హైలెవెల్ కమిటీ వేస్తామని తెలిపారు.

## ఆరోగ్యశాఖను అనారోగ్య శాఖగా వైసీపీ మార్చింది

-మొదటిపేజీ తరువాయి



డీవీసీ హాస్పిటల్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. ఆరేళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో డీవీసీ హాస్పిటల్ ముందుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మానసిక సమస్యలు ఉన్నవారు సమాజానికి ప్రమాదకరమని అన్నారు. ప్రతి వ్యక్తి ప్రాణాలు కాపాడేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. చితికిపోయిన రాష్ట్రాన్ని కాపాడటానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఐదేళ్లలో ఖచ్చితమైన అభివృద్ధి మార్క్‌ను చూపిస్తామని అన్నారు.

**జగన్ కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు: జీవీ ఆంజనేయులు**

పల్నాడు జిల్లా: పల్లెలకు మేలు చేస్తుంటే జగన్ కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆరోపించారు. దేశ చరిత్రలోనే ప్రత్యేకంగా నిలిచిపోయేలా గ్రామసభలు జరిగాయని తెలిపారు. పంచాయతీలకు కొద్దిరోజుల ముందే 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేశారని అన్నారు. రూ.4,500 కోట్ల ఉపాధిహామీ పనులకు ఒకేసారి ఆమోదం తెలపడం చారిత్రాత్మకమని అన్నారు. త్వరలో రూ.1,100 కోట్లు కూడా ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారని తెలిపారు. ప్రజలకు మేలు జరుగుతున్నా జగన్ సొంత మీడియాలో పదేపదే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పల్లెలకు నిధులు, అభివృద్ధి పనుల పండగ వస్తే సంతోషించాల్సిందిపోయి నిందలు వేస్తారా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల నిధులు రూ.13వేల కోట్లు ఏం చేశారో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ వాళ్లకు చిత్తశుద్ధి ఉంటే ఐదేళ్లలో పంచాయతీలకు ఏం చేశారో చెప్పాలని జీవీ ఆంజనేయులు వెల్లడించారు.

## బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ప్రమాదం...

బాపట్లలోని కేంద్రీయ విద్యాలయంలో ప్రమాదం జరిగింది. సైన్స్ ల్యాబ్ లో ప్రమాదకర వాయువులు విడుదల కాగా, ఈ వాయువులు పీల్చి 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. బాధిత విద్యార్థులను కేంద్రీయ విద్యాలయ సిబ్బంది హుటాహుటీన బాపట్ల ఆసుపత్రికి తరలించారు. విద్యార్థుల ప్రాణాలకేమీ ప్రమాదం లేదని వైద్యులు పేర్కొన్నారు. కాగా, ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. వైద్యులతో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ముప్పు లేదని వైద్యులు చంద్రబాబుకు తెలిపారు. విద్యార్థులు పూర్తిగా కోలుకునే వరకు పర్యవేక్షించాలని ఈ సందర్భంగా అధికారులకు చంద్రబాబు నిర్దేశించారు.

## జైలు నుంచి పిన్నెల్లి విడుదల..

వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈవీఎంను ధ్వంసం చేయడం, పోలీసు అధికారిపై దాడికి యత్నించడం వంటి కేసుల్లో ఆయన సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయనకు ఏపీ హైకోర్టు నిన్న పలు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో కాసేపటి క్రితం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే హడావుడిగా తన వాహనంలో ఆయన మాచర్లకు బయల్దేరారు. మరోవైపు పిన్నెల్లి విడుదలవుతున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలికేందుకు మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ లు జైలు వద్దకు వెళ్లారు.

## గ్రామ సచివాలయ ఉద్యోగులకు సర్కార్ గుడ్ న్యూస్

-మొదటిపేజీ తరువాయి

చేయకూడదు. నాన్ ఐటీడీఏ ప్రాంతాలతో పోలిస్తే ఐటీడీఏ ప్రాంతాలకు బదిలీల్లో ప్రాధాన్యత ఇస్తారు. మ్యూచువల్, స్పౌజ్, మెడికల్, విభిన్న ప్రతిభావంతులు, వితంతువులు, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లు మించి పని చేసిన వారు బదిలీకి అర్హులుగా ప్రభుత్వం పేర్కొంది.

## ఆపరేషన్ కడప....

**కడప :** వైసీపీకి పవర్ పోయింది. మాజీ సీఎం సొంత జిల్లాలోనే పొలిటికల్ గేమ్ స్టార్ట్ చేసింది టీడీపీ. రాష్ట్రమంతా ఎలా ఉన్నా వైఎస్ జగన్ సొంత జిల్లాలో రాజకీయమంటే కొంత డిఫరెంట్. కానీ మొన్నటి ఎన్నికల్లో కడప జిల్లాలో కూటమి బంపర్ విక్టరీ సాధించింది. ఇప్పుడు ఏకంగా కడప జడ్పీ పీఠంపై కన్నేసింది టీడీపీ. మాజీ సీఎం జగన్ సొంత జిల్లాలో పాగా వేసి ఝలక్ ఇవ్వాలని ఫిక్స్ అయింది. అందుకే ఆపరేషన్ కడప జడ్పీని స్టార్ట్ చేసింది. టీడీపీ ఆకర్ష్‌తో వైసీపీ కూడా అలర్ట్ అయింది. దీంతో పోటాపోటీ రాజకీయాలు.. వ్యూహ ప్రతివ్యూహాలు, బుజ్జగింపులు, ప్రలోభాలతో కడప జిల్లా జడ్పీటీసీల చుట్టూ తిరుగుతోంది రాజకీయం.కడప జిల్లాలో మొత్తం 50 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. అందులో రెండు ఖాళీగా ఉండగా.. ఒక గోపవరం సభ్యుడు మినహా 48 మంది జడ్పీటీసీలు వైసీపీ వారే. ఎన్నికలకు ముందు వైసీపీని వీడి టీడీపీలో చేరారు ఐదుగురు జడ్పీటీసీలు. మరో జడ్పీటీసీ బీజేపీ గూటికి చేరారు. అయితే రాష్ట్రంలో ఇప్పటికే కొన్ని మున్సిపాలిటీలను తమ ఖాతాలో వేసుకుంది టీడీపీ. అందులో భాగంగా కడప జిల్లా జడ్పీ పీఠంపై కూడా ఫోకస్ పెట్టింది. దీంతో వైసీపీ ముందుగానే అలర్ట్ అయింది. మరింత మంది జడ్పీటీసీలు చేజారకుండా.. కడప జడ్పీ చైర్మన్ పదవి కూడా దూరం కాకుండా పావులు కదుపుతోంది.అందులో భాగంగా కడప జిల్లా జడ్పీటీసీలను విజయవాడకు పిలిపించారు మాజీ సీఎం జగన్. జడ్పీటీసీలతో వేర్వేరుగా సమావేశమైన జగన్ టీడీపీ ప్రలోభాలకు గురి కావద్దని సూచించారు. 2014లో వైసీపీ ఓడిపోయినప్పుడు కూడా ఇక పార్టీ పని అయిపోయిందని మాట్లాడారని గుర్తు చేశారు. ఆ తర్వాత 2019లో అధికారంలోకి వచ్చామన్నారు. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితే ఉందన్నారు. మళ్లీ 2029లో అధికారంలోకి వస్తామని, కాస్త ఓపిక పట్టాలని జడ్పీటీసీలను కోరినట్టు తెలుస్తోంది.కడప జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజీనామా చేశారు. జడ్పీ చైర్మన్ పదవి ఖాళీ అయింది. దీంతో జిల్లా పరిషత్ చైర్మన్ పదవి చేజారకుండా కసరత్తు ప్రారంభించింది వైసీపీ. ఇప్పటికే కడప జడ్పీ చైర్మన్ అభ్యర్థిగా.. బ్రహ్మంగారి మఠం జడ్పీటీసీ రామగోవిందరెడ్డి పేరును ప్రకటించేశారు మాజీ సీఎం జగన్. ఎట్టి పరిస్థితుల్లో సొంత జిల్లాలో జడ్పీ పీఠాన్ని వదులుకోవద్దని పట్టుదలతో ఉన్నారు ఫ్యాన్ పార్టీ బాస్.ఈ మధ్యే ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పదవిని ఏకగ్రీవంగా గెలుచుకున్న వైసీపీ.. అదే హవాను కొనసాగించాలని భావిస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలకు కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని ఆరోపణలు ఎదుర్కొన్న జగన్.. ఇప్పుడు ఏకంగా జడ్పీటీసీలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారంటే.. కడప జడ్పీ పీఠాన్ని ఎంత ప్రెస్టేజ్‌గా తీసుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు.జగన్ సొంత జిల్లా కడపలో వైసీపీని రాజకీయంగా దెబ్బ తీయాలని టీడీపీ ఆలోచిస్తోంది. ఇందులో భాగంగా వైసీపీ చేతిలో ఉన్న కడప జెడ్పీని సొంతం చేసుకోవాలని ప్లాన్ చేస్తోంది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పొదిలిలో ఘనంగా కందుల విగ్నేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

## అడుగడుగునా విగ్నేష్ రెడ్డికి బ్రహ్మరథం పట్టిన నాయకులు అభిమానులు

## పలుచోట్ల భారీ కేక్ కటింగ్‌లతో పాటు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)

ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకొని...ప్రజల మనిషిగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ.. నియోజవర్గ నాయకులను.. ప్రజలను సమన్వయం పరుచుకొని.. సమస్య పరిష్కార దశలో పయనిస్తున్న డైనమిక్ లీడర్.. ప్రజల మనిషి.. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముందుకు సాగుతున్నారు. తండ్రి ఆశయాలను పునికి పుచ్చుకున్న యంగ్ డైనమిక్ లీడర్.. టిడిపియువ నాయకుడు కందుల విగ్నేష్ రెడ్డి అనతి కాలంలోనే తండ్రికి తగ్గ తనయుడిగా పేరు సంపాదించి ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు.. తండ్రికి ఇచ్చిన మాట కట్టుబడి..నియోజవర్గ నాయకులు, ప్రజలతో మమేకమై చక్కటి చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ విగ్నేశ్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా



శనివారం పొదిలిలో జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పొదిలి పట్టణంలో ప్రధాన వీధుల్లో భారీ ఫ్లెక్సీలను టిడిపి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పొదిలి పెద్ద బస్టాండ్, చిన్న బస్టాండ్, విశ్వనాథపురం సెంటర్, పంచాయతీ కార్యాలయం, మాదిరెడ్డిపాలెం, కాటూరివారిపాలెం, తదితర ప్రాంతాల్లో భారీ కేక్‌లను విగ్నేశ్వర్‌రెడ్డి సమక్షంలో కట్ చేయించి పూలమాలలు, శాలువాలతో ఘనంగాసత్కరించి వారి అభిమానాన్ని నాయకులు చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నాయకులు పెద్ద ఎత్తున భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దీంతో పొదిలి పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), ఫుడ్ కార్పొరేషన్ మాజీ బోర్డు మెంబర్ డాక్టర్ స్వర గీత, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, ముస్లిం మైనార్టీ సెల్



జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, జిల్లా కార్యదర్శి షేక్ గౌస్ భాష, శివాలయం కమిటీ మాజీ ఛైర్మన్, జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు డాక్టర్ ఇమాంసా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, తానికొండ వెంకట్రావు, ఉలవా గోపి, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని బాష, యాసీన్, షేక్ షబ్బీర్, జ్యోతి మల్లిఖార్జున, వెంకటేశ్వర్లు (సరైనోడు), కాలేషా, రబ్బాని, కిరణ్, ఇతర నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విగ్నేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. (తరువాయి 4లో...)



# అధికారులు వినూత్నంగా ప్రణాళికలు రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)

సరికొత్త విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసేలా శాఖల వారీగా జిల్లా అధికారులు వినూత్నంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో అభివృద్ధిపరంగా జిల్లా ఏ విధంగా ఉండాలో కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాల్సి ఉన్న నేపథ్యంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో శనివారం ప్రకాశం భవనంలో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ దిశగా ఇప్పటివరకు చేపట్టిన చర్యలను శాఖల వారీగా ఆమె సమీక్షించారు. శాఖల వారీగా రెగ్యులర్ ఉండే టార్గెట్లను సాధించడం పై దృష్టి పెట్టడానికే పరిమితం కావద్దని, మన జిల్లాలో ఉన్న అవసరాలు, స్థానిక యువతలోని శక్తి సామర్థ్యాలు, మార్కెట్ అవసరాలు, నూతన ధోరణులను గమనించి ఆ దిశగా జిల్లా అభివృద్ధి సాధించేలా దూరదృష్టితో ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా వ్యవసాయం-అనుబంధ శాఖలు, పరిశ్రమలు, ప్రాజెక్టు, హౌసింగ్, పర్యాటకం, ఐ.సి.డి.ఎస్, ఆర్ డబ్ల్యు.ఎస్, ఆర్ అండ్ బి, విద్య, వైద్యం, సంక్షేమం, విద్యుత్, నైపుణ్యాభివృద్ధి శాఖలు సృజనాత్మకంగా ఆలోచించాలని ఆమె చెప్పారు. జిల్లా నుంచి పంపించే ప్రణాళికలు అవసరమైతే రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం విధానపరమైన కొత్త నిర్ణయాలు తీసుకునేలా ఉండాలని ఆమె అన్నారు. ఈ నెలాఖరు నాటికి అన్ని శాఖలు నివేదికలు రూపొందించి తనకు అందజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# పండు ఇంట ఘనంగా విగ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను పొదిలి నగర పంచాయతీ పరిధిలో శనివారం అంగరంగ వైభవంగా పార్టీ నేతలు నిర్వహించారు. అందులో భాగంగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు) స్వగృహంలో విగ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్నేష్‌రెడ్డి దాదాపు గంట పాటు వారి కుటుంబ సభ్యులతో ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. కుటుంబ సభ్యులు అయిన కుంచేపల్లి గ్రామ సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ, వరికుంట్ల డేవిడ్, నిరంజన్, అనిల్ సతీమణి సురేఖ, చెల్లెలు, (తరువాయి 5లో...)



# 4 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించిన విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

(షణ్ముఖ వెలుగు, ముండ్లమూరు, ఆగస్టు 24)

ప్రకాశం: ప్రకాశం జిల్లాలోని ముండ్లమూరు మండలం మారెళ్లలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ 4 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ను శనివారం ప్రారంభించారు. ఓర్సీహెచ్ సంస్థ నిర్వహణలో ఈ ప్లాంట్ రూపుదిద్దుకుంది. సుమారు 18 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ప్లాంట్ ను కేవలం 80 రోజుల్లోనే పూర్తి చేశారు. ఈ సోలార్ ప్లాంట్ నుంచి విద్యుత్ మారెళ్ల సబ్ స్టేషన్ కు అనుసంధానం చేశారు. అనంతరం ఇది గ్రిడ్ కు కనెక్ట్ అవుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మీడియాతో మాట్లాడారు. సోలార్, విండ్ పవర్ కు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ప్రకాశం జిల్లాలోని ముండ్లమూరు మండలం మారెళ్లలోని వ్యవసాయేత (తరువాయి 5లో...)

# విగ్నేష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ రాధాకృష్ణ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు, యువ నాయకుడు కందుల విగ్నేష్‌రెడ్డి జన్నదినాన్ని పురస్కరించుకుని పొదిలి పట్టణంలోని వరికుంట్ల (అనిల్) స్వగృహంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విగ్నేష్‌రెడ్డికి షణ్ముఖ వెలుగు దిన పత్రిక ఏడిటర్ ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే కాలంలో మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు ఆశా కిరణంగా కనిపిస్తూ రాజకీయాల్లో మరిన్ని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# పొదిలిలో ఘనంగా కందుల విఘ్నేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



























# పండు ఇంట ఘనంగా విగ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు








బావ తో కాసేపు సందడి చేశారు. వారితో ఆప్యాయంగా పలుకరించి ముచ్చటించారు. అనంతరం అనిల్ ఇంట్లో ఏర్పాటు చేసిన విందులో కందుల విగ్నేష్‌రెడ్డి వారి ఆతిధ్యాన్ని స్వీకరించారు.

## బైలడుగు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దద్దాల



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 24)**

మండలంలోని నేలటూరి గొల్లపల్లిలో బైలడుగు వెంకటేశ్వర్లు కుమార్తె గౌరి వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువును కనిగిరి వైసీపీ ఇంఛార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆశీర్వదించారు. ఆయన వెంట కాసుల. రాయుడు, దాసరి మాల్యాద్రి, వేల్పుల వెంకట్రావ్, పల్లపాటి మదు, సత్య, నాగిరెడ్డీ పల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండల రెడ్డి, హాజీపురం మాజీ సర్పంచ్ గొబ్బిల్ల శ్రీనివాస్, మల్లికార్జున, రత్తయ్య, వైసీపీ గొల్లపల్లి నాయకులు పాల్గొన్నారు.

## వాసని విద్యానికేతన్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలు




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 24)**

స్థానిక మార్కాపురంలోని వాసవి విద్యానికేతన్ నందు ప్రిన్సిపర్ డైరెక్టర్ కె.రంగయ్య ఆధ్వర్యంలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వర్సల్, ఎల్కేజీ, యూకేజీ, పిల్లలు గోపికలు, కృష్ణుని వేషధారణలో మురిపించారు. చిన్న పిల్లల కృష్ణుని నృత్యాలతో బృందావనాన్ని తిలకించేలా చేశారు. కృష్ణుని లీలలు, ఆ లీలల్లో దాగున్న మర్మాలు అన్నీ వివరంగా రంగయ్య పిల్లలకు తెలిపారు. ప్రతి తరగతి విద్యార్థినీ, విద్యార్థులతో ఉట్టి కొట్టించి పిల్లలను అలరారించారు. ఈ వేడుకల తల్లిదండ్రులు పాల్గొని వారి నృత్యాలను, ఉట్టి కొట్టడం మరి కొన్ని కార్యక్రమాలను చూసి ఆనందం వ్యక్త పరిచారు. మిగతా విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేశారు.

## ఆల్ఫా స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, పిసిపల్లి, ఆగస్టు 24)**

ఈ నెల 26వ తేదీన శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని స్థానిక ఆల్ఫా స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ఫా స్కూల్ అధినేత జయరాం రెడ్డి పిల్లను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీకృష్ణుని జననం జీవితం అనేక కష్టాలతో ప్రారంభమైందని, ఆయన ఏనాడూ బాధపడకుండా తోటి వారిని



సంతోషంగా ఉంచాడని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఎన్ని అవాంతరాలు ఎదురైన లక్ష్యం సాధించడంలో వెనకాడవద్దని సందేశం ఇచ్చారు.

## విలువతో కూడిన విద్య, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)**

చిన్నతనం నుండే విలువలతో కూడిన విద్య క్రమశిక్షణ వలన జీవితంలో ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చని ఇంచార్జి మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి , ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి డి.అమ్మన రాజా అన్నారు. ఈరోజు శనివారం ఒంగోలు పట్టణంలోని బాల సదన్ సందర్శించిన న్యాయమూర్తి అక్కడ విద్యార్థులకు అందుతున్న వసతి సదుపాయాలు, భోజన సదుపాయాలను పరిశీలించారు. సంబంధిత దస్త్రాలు, కార్యాలయ నిర్వహణ పరిశీలించారు. మరింత మెరుగైన సదుపాయాల కోసం, మెరుగైన వసతుల కోసం మెరుగైన సూచనలు అందించారు. మానసిక వైద్యుల అవసరం ఉన్న పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె శ్యాంబాబు, పిల్లల చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దినేష్ పాల్గొన్నారు.

## 4 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించిన విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

భూముల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సోలార్ ప్లాంట్ లు రాష్ట్ర వ్యాప్తంగా మరెన్నో రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తితో కర్బన ఉద్గారాలు తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుందని అన్నారు. పీఎం కుసుమ్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలను అందజేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం హయాంలో కనీసం 100 మెగావాట్ల ఉత్పత్తి కూడా జరగలేదని మంత్రి ఆరోపించారు. దీంతో నాడు ప్రజలకు కరెంట్ కష్టాలు తప్పలేదని అన్నారు. నేడు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వంలో ప్రజావసరాలకు, పారిశ్రామిక అవసరాలకు సరిపడ విద్యుత్ ను అందిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. భవిష్యత్తులో చంద్రబాబు సూచనతో సోలార్, విండ్, పీఎస్పీ వేస్ట్ మేనేజ్?మెంట్ ప్లాంట్?తో విద్యుత్ ఉత్పత్తి చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని వివరించారు. రానున్న రోజుల్లో సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తిలో దేశంలో ఏపీని అగ్రగామిగా నిలిపే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు. అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య. దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి. డాక్టర్ కడియాల లలిత్ సాగర్, విద్యుత్‌శాఖ ఎంఈఈ, ఇ కెవిజి సత్యనారాయణ. డిఈ ఎస్ కే కరీం, ఏడీఈ కే పిచ్చయ్య. ఏఈ వీరబ్రహ్మం. ఐ ఎల్ ఐ ఓ ఎస్ సీఈవో నవీన్ ఉన్నాం, సీఈఓ అశోక్, కంపెనీ ఇంజనీర్లు. టిడిపి నాయకులు మారెళ్ళ సుంకర రాఘవరెడ్డి, సోమేపల్లి శ్రీనివాసరావు, మట్ట సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్లకు వినతిపత్రం అందజేత

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)**

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని, స్థానిక ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావుకి శనివారం వినతి పత్రం అందించారు. ఏపీ మున్సిపల్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఒంగోలు నగర్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని, కోరుతూ దామచర్ల జనార్దన్ రావు ఒంగోలు శాసనసభ్యులకు వినతి పత్ర ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు టి మహేష్ మాట్లాడుతూ ఒంగోలు కార్పొరేషన్ నందు పారిశుద్ధ్య కార్మికులు మరియు ఇంజనీరింగ్ కార్మికులు 900 మంది విధులు నిర్వహిస్తున్నారు. అలాగే కాంట్రాక్ట్ కోవిటి పేరు ద్వారా పారిశుద్ధ్య భాగంలో 150 మంది కార్మికులు , సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆప్కాస్ లో పనిచేస్తున్న కార్మికులకు మెడికల్ అలవెన్స్ 2024 జనవరి నెలలో పెండింగ్లో 6000 రూపాయలు ఇవ్వాలని, కోరారు పీఎఫ్, ఈఎస్ఐ రికార్డులు సరిచేయాలని ఏళ్ల తరబడి కార్మికులకు పిఎఫ్ సమస్య రికార్డుని సరి చేయాలని. అలాగే ఒంగోలు నగరాన్ని పరిశుభ్రం చేస్తున్న పారిశుద్ధి కార్మికులకి, నేటికీ ఈఎస్ఐ కార్డులు ఇవ్వటంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం ఉన్నారని అన్నారు. సీజన్ వ్యాధులు వస్తా వేల రూపాయలు ప్రైవేట్ హాస్పటల్‌కు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. ఈఎస్ఐ కార్డులు ప్రతి కార్మికుడికి వేతనంలో వి ఎస్ ఐ కట్ అవుతా వుంది కానీ ఈఎస్ఐ కార్డులు లేని కారణంగా వైద్యం అందించి తీసుకోలేకపోతున్నారని అన్నారు అలాగే మున్సిపల్ కార్పొరేషన్ నందు చనిపోయిన కార్మికులకు 10 సంవత్సరాల నుండి చనిపోయిన



కార్మికులకి నేటి కూడా పి.ఎఫ్ క్లైమ్ అమౌంట్ డబ్బులు అందలేదని తెలియజేశారు. రికార్డులు సరిచేయటం కారణంగానే ఈ సమస్య పరిష్కారం చేయలేదని తెలియజేశారు. పేరుకి కార్మిక సంఖ్య ఎక్కువగా ఉన్న అధికారులు, రిటైర్ అయిన అసిస్టెంట్ కమిషనర్లు ఇళ్లల్లోకి కార్మికుల్ని పనులకి పంపిస్తున్నారు . కాంట్రాక్టర్ ఇళ్లల్లోకి పారిశుద్ధ్య కార్మికుల్ని పంపిస్తున్నారు. అలాంటి వాళ్ళపై చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిత కార్మికుని వార్డులు,నివాస ప్రాంతాల కాలనీలో విధులు నిర్మించే తగుపరి చర్యలు తీసుకోవాలని కోరారు. గత ఆరేళ్ల నుంచి కోవిడ్ కాంట్రాక్ట్ ద్వారా 150 మంది కార్మికులు అతి తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారు. అప్కాస్ లో కార్మికుడికి 21 వేతనం వస్తుంటే కోవిడ్ కార్మికులకి 10500 వేత్తను ఇస్తున్నారని వీళు ్ళ కూడా ఆప్కాసులకు తీసుకోవాలని కోరారు. ట్రాక్టర్లు వెహికల్‌కి, క్లబ్ వెహికల్ కి పారిశుద్ధ్య కార్మికుల్ని చేత విధులు నిర్వహిస్తున్నారు. వాళ్ళకి ఎలాంటి డ్రైవింగ్ లైసెన్స్ కానీ చట్టపరమైన డ్రైవింగ్ కానీ లేకపోయినా బలవంతంగా పార్సితి కార్మికుల చేత విధులు నిర్వహిస్తున్నారు. అలాంటి వారి పైన చర్యలు తీసుకోవాలని కోరారు. రెండు మాస్టర్లు బుక్కులు విధానాన్ని అమలు చేసి కార్మికులకి దొంగ మాస్టర్ వేసి వాళ్ళ దగ్గర వేతనాల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు. దీనిపైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆధునిపు కార్మికులు 30 మంది గత 16 నెలల నుంచి విధులు నిర్వహించి, మూడు నెలలు వేతనాలు విచ్చేసి ఇంటికి పంపించారు. ప్రతి కార్మికుడికి 14 నెలలు వేతనాలు ఇవ్వాలని కోరారు. కోవిడ్ కార్మికుల ఆఫర్స్‌లో తీసుకొని మెరుగైన వేతనం ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నిపాటి శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు బి.దివ్య ,కె పద్మ, కే వంశీ, మరియమ్మ, భారతి, అంజమ్మ రుతుమ, యాకోబు ,కమల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ అంతరిక్ష వారోత్సవాలు



- భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులచే అంతరిక్ష వారోత్సవ ర్యాలీ
- దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల వేదికగా అంతరిక్ష విశేషాల ఎగ్జిబిషన్
- రెండో రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 24)**

చంద్రయాన్ 3 విజయవంతమైన సందర్భాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వ నిర్వహిస్తున్న జాతీయ అంతరిక్ష వారోత్సవాల కార్యక్రమం గూడూరులోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో ఘనంగా సాగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన అంతరిక్ష విశేషాల ఫోటో ఎగ్జిబిషన్‌కు మంచి స్పందన వస్తోంది. రెండో రోజు కార్యక్రమంలో భాగంగా డి.ఆర్.డబ్ల్యూ కళాశాల విద్యార్థినులచే ప్రత్యేక అవగాహన ర్యాలీని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన ఆలోచనలే మన విజయాలకు మెట్లుగా నిలుస్తాయని, ఈ నేపథ్యంలో చంద్రయాన్ - 2, చంద్రయాన్ -3లను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని జీవితాన్ని నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. చంద్రయాన్ -2 ల్యాండింగ్ లో వచ్చిన సమస్యలకు కుంగిపోకుండా, అలాంటి సమస్యలను అధిగమించే నూతన ఆలోచనలతో చంద్రయాన్ -3 ఘనవిజయం సాధించామని జీవితం కూడా అలాంటిదే అని పేర్కొన్నారు. మన ఆసక్తులే మన భవిష్యత్తును శాసిస్తాయన్న ఆయన, చదువుతో పాటు సమకాలీన విషయాలు తెలుసుకోవాలని సూచించారు. విద్య అంటే మార్కులు, ర్యాంకులు కాదని, జ్ఞానమే నిజమైన విద్య అని పేర్కొన్నారు. భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి మాట్లాడుతూ, మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. భారత ప్రభుత్వం ఇచ్చిన ఈ సమాచారాన్ని విద్యార్థులు వినియోగించుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయి ఎదగాలని సూచించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని 2024 ఆగస్టు 23న భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతరిక్ష విశేషాల ఫోటో ఎగ్జిబిషన్ ను గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రారంభించారు. రెండు రోజుల్లో గూడూరులోని 20 పాఠశాలలు, కళాశాల విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్‌ను తిలకించారు. కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ బోర్డు వద్ద ఫోటోలు దిగేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ఆదివారం వరకూ జరగనున్న ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు వినియోగిం చుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. రెండో రోజు కార్యక్రమంలో షార్ పూర్వ శాస్త్రవేత్త విశ్వనాథ శర్మ, సి.డబ్ల్యూ.సి. చైరపర్సన్ మాధవి, డి.ఈ.వో శాంతి, సి.డి.పి.ఓ మెహబూబీ, డి.ఆర్.డబ్ల్యూ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, డి.ఆర్.డబ్ల్యూ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్. సురేశ్ తదితరులు పాల్గొన్నారు.








## సీఐ భీమా నాయక్ ను సత్కరించిన పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు





**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 24)**

పామూరు పట్టణం నందు నూతనంగా సిఐ గా బాధ్యతలు చేపట్టిన భీమ నాయక్‌ను కలిసిన టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు సిఐ భీమ నాయక్‌కు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డివి మనోహర్ పందిటి హరీష్ పువ్వాడి వెంకటేశ్వర్లు ఎంపీటీసీ నాయిబ్ రసూల్ వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు వాయినేని రాఘవ సోమిశెట్టి శ్రీనివాసులు మరియు టిడిపి నాయకులు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరాయకొండ తహసీల్దార్‌గా టి రవి నియామకం



**(షణ్ముక వెలుగు, సింగరాయకొండ, ఆగస్టుల 24)**

మండల నూతన తహసీల్దార్‌గా శనివారం పదవి బాధ్యతలు చేపట్టిన టి.రవి ఎట్టకేలకు మండల ప్రజలకు సంబంధించిన పలు పనుల విషయంపై ఇప్పటి వరకు రెవెన్యూ కార్యాలయంలో పెండింగ్లోనే ఉన్నాయి. వీటిని పరిశీలించేందుకు తహసీల్దార్ టి.రవి దృష్టికి స్థానిక రెవెన్యూ సిబ్బంది పలు సమస్యలపై వివరించి తెలపనట్లు సమాచారం. ఏది ఏమైనా సింగరాయకొండ మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీలకు సంబంధించిన అధికార పార్టీ నేతల పనుల విషయంపై శరవేగముగా జరగనున్నాయి. శనివారం నాడు పదవీ బాధ్యతలు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నూతన తహసీల్దార్ టి. రవి పదవి బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని మండల కార్యాలయం సిబ్బంది ప్రత్యేకంగా ఆయన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాల అభివృద్ధికి అధికారులతో మండల సర్వసభ్య సమావేశం




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 26)**

మండల కేంద్రమైన ఉలవపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు వాయిల మస్తానమ్మ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిని ఎన్ విజయ, తహశీల్దార్ వి లావణ్య, స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని పలు శాఖల ఉన్నతాధికారులు వారి వారి శాఖల పరంగా గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులను, చేయవలసిన అభివృద్ధి పనులను గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రజా పాలకుల సమక్షంలో గ్రామాలలో వారి వారి సమస్యలను వివరించగా ఆయా పరిధిలోని ఉన్నటువంటి సమస్యలకు పరిష్కార మార్గం దిశగా ఉన్నత అధికారులతో సమావేశం నిర్వహించారు. మన్నేటికోట, ఆత్మకూరు గ్రామాలలో వీరేపల్లి మోడల్ స్కూల్ వెళ్లే విద్యార్థులు బస్సు సౌకర్యం లేక నానా ఇబ్బందులు గురవుతున్నారని, గ్రామ సర్పంచి పులివర్తి బసవయ్య నాయుడు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లగా ఆర్టీసీ ఉన్నత అధికారులకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపుతామని తెలిపారు. అదేవిధంగా కో ఆప్షన్ నెంబర్ ఖాదర్ భాష మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను ప్రతిరోజు సిడిపిఓ విజిట్ చేయాలని అంగన్వాడి కార్యకర్తలకు పలు సూచనలు తెలియజేయాలని తెలిపారు. అలాగే ఉలవపాడు లోని బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పడుతుందని, కావున పురాతనమైన హాస్టల్ భవనాన్ని నూతనంగా ఏర్పాటు చేస్తే హాస్టల్లోని సంఖ్య 50 నుంచి 100 మందికి పెరుగుతుందని తెలిపారు. గ్రామాలలో జగనన్న కాలనీలో ఇంటి స్థలాలు పొంది ఇంటి నిర్మాణం కట్టని ఎడల ఆ ఇంటి పట్టాన్ని తొలగించడం జరుగుతుందని తెలిపారు. జగనన్న కాలనీలలో వెనువెంటనే ప్రభుత్వం వారు ఇచ్చిన స్కీములు ద్వారా ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఉన్నత అధికారులకు సూచించారు. గ్రామాలలో పలు జరిగిన పనులు జరగాల్సిన పనులను అన్ని శాఖల వారు వెనువెంటనే పూర్తి చేసి ప్రజా పాలకులకు ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ఉన్నత అధికారులు పనిచేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు నూతనంగా ప్రభుత్వాలు ఏర్పాటు అవ్వడంతో ఎవరిని ఎక్కడికి మారుస్తారు తెలియని పరిస్థితి ఏర్పడింది. కావున వారు అయోమయ స్థితిలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు సంబంధించిన ఉన్నత అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాజధానిలో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పర్యటన





**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 23)**

అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులు వేగంగా జరుగుతున్నాయని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. నిన్నటి వరకూ 50 శాతం జంగిల్ క్లియరెన్స్ పూర్తయిందన్నారు. రాజధాని లో భవనాలు,రోడ్ల తో పాటు మంచి ఎన్విరాన్మెంట్,పార్కులు ఉండాలన్నారు. అందుకే 4 పెద్ద పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శాఖమూరులో 300 ఎకరాల్లో సెంట్రల్ పార్క్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వచ్చే 6 నెలల్లో నాలుగు పార్కు లు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాజధాని నిర్మాణానికి గతంలో ఇచ్చిన టెండర్లను రద్దు చేసి మళ్ళీ కొత్తగా టెండర్లు పిలుస్తామన్నారు. అమరావతిలో పనులు ప్రారంభానికి మరో మూడు నెలలు పడుతుందని పేర్కొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 24)**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపిడిఓ కే.లలిత అన్నారు. శుక్రవారం హనుమంతునిపాడు మండలం హాజీపురం సచివాలయంలో ఉపాధి హామీ పనుల ప్రణాళిక, నూతనంగా చేపట్టబోయే పనుల ప్రణాళికపై గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద 87 రకాల పనులు చేపట్టవచ్చున్నారు. ప్రధానంగా పంట చేలలో నీటి కుంటలు, పూడికతీత, పశువుల పాకలు,పండ్ల తోటలు, రహదారులు,మట్టిరోడ్లు అభివృద్ధి చేపట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వై.రామసుబ్బమ్మ, పంచాయితీ కార్యదర్శి రామ కృష్ణ రెడ్డి, సచివాలయం సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వేమిరెడ్డి దంపతులను కలిసిన దిల్ దివానా మూవీ ఫేమ్ రోహిత్ రెడ్డి

**(షణ్ముక వెలుగు, నెల్లూరు, ఆగస్టు 24)**

దిల్ దివానా మూవీ ఫేమ్ రోహిత్ రెడ్డి , వారి సోదరులు మడుపు రాహుల్ రెడ్డి శనివారం మధ్యాహ్నం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, వారి సతీమణి కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని వారి నివాసము నందు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి , రాహుల్ రెడ్డి , రోహిత్ రెడ్డి తల్లి మడుపు గాయత్రితో కలిసి చదువుకున్న రోజులని నెమరు వేసుకున్నారు . కుటుంబంతో ఉన్న అనుబంధాని గుర్తుచేసుకున్నారు . వేమిరెడ్డి దంపతులు రోహిత్ రెడ్డి , రాహుల్ రెడ్డి రానున్న రోజులో వ్యాపార రంగంలో కూడా ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు.



# జగన్ కోసం.. ప్రాణం ఇస్తాం

## మాజీ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి



(షణ్ముక వెలుగు, నెల్లూరు, ఆగస్టు24)

నెల్లూరు సెంట్రల్ జైలు వద్ద మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి హై కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో విడుదలైన సందర్భంగా ఆయనను కలిసిన మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గంలో 4 సార్లు తిరుగులేని విజయాన్ని సాధించిన పిన్నెలి రామకృష్ణారెడ్డిని చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరితంగా కేసులు బనాయించి జైలుకు పంపించారన్నారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కి హై కోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. చంద్రబాబు, దొంగ కేసులు బనాయించి, తిరిగి జైలుకు పంపించే దుర్మార్గపు ప్రయత్నం చేస్తున్నాడన్నారు. చంద్రబాబు నాయుడుకి మంచి బుద్ధి ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. చంద్రబాబుకు ప్రజలు అధికారం ఇచ్చింది, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు చేస్తాడని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయకుండా, రాష్ట్రంలో కక్ష సాధింపులకు, విధ్వంసాలకు శ్రీకారం చుట్టాడన్నారు. చంద్రబాబు, తెలుగుదేశం నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై, సానుభూతిపరులపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నారు. వైసీపీలో కరుడుగట్టిన జగన్మోహన్ రెడ్డి సైనికులు పనిచేస్తున్నారు. జైళ్లు, కేసులు పేరిట మమ్మల్ని ఎవ్వరూ భయపెట్టలేరు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు ఎదురవుతున్నాయి. రేపు అనేది ఉంది, అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదు. విధ్వంస పాలనకు వంత పాడేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. అధికారులు చంద్రబాబుకు కూలీలుగా పనిచేసి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, శ్రేణులను ఇబ్బంది పెడితే, ఎవ్వరినీ విడిచిపెట్టేది ఉండదు. చంద్రబాబు అధికారం కోల్పోతే, ఆయన కొడుకుతో సహా హైదరాబాద్ కు వెళ్లిపోతారు. చంద్రబాబు ఆదేశాల కంటే ఉద్యోగ ధర్మం ముఖ్యమని గుర్తించి, అధికారులు న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా నడుచుకుంటే మంచిది. అధికారం ముందు అరువులు చాచి, తప్పులు చేసిన అధికారులు రేపు బలిపశువులవుతారు.. 100రోజుల చంద్రబాబు పరిపాలన ఒక నియంతలా, ప్రజలు చీదరించుకునే విధంగా ఉంది. కేసులకు, జైళ్లకు భయపడే వ్యక్తులం కాదు. ఎదుర్కొనే ధైర్యం మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి మాకిచ్చారు. చంద్రబాబు ఇదే విధంగా నియంతలా ప్రవర్తిస్తే, కడుపుమండి ప్రజలు రోడ్డెక్కిన రోజు, మీ పరిపాలన కూడా ప్రశ్నర్ధకంగా మారుతుంది. 100 రోజుల చంద్రబాబు దుర్మార్గపు పరిపాలనను చూసిన ప్రజలు చంద్రబాబుకు ఎందుకు ఓటు వేశామా! అని ఆవేదన చెందుతున్నారు. జగన్మోహన్ రెడ్డి గారి కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమని కాకాణి స్పష్టం చేశారు.



# 26న ప్రజా సమస్యల పరిష్కార వేదిక తాత్కాలికంగా రద్దు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)

కృష్ణాష్టమి పర్వదినం పబ్లిక్ హాలిడే అయినందున ఈ నెల 26వ తేదీ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడమైనదని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి దూర ప్రాంతాల నుంచి ఎవరు రావద్దని జిల్లా ఎస్పీ తెలిపారు.

# వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 26)

గిద్దలూరు పట్టణం, వైయస్సార్ సెంటర్లో గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ వాహనదారులకు హెల్మెంట్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా , జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. పట్టణ ప్రజలు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అర్బన్ సీఐ సురేష్ తెలిపారు.

# గిద్దలూరు కమీషనర్‌గా వెంకటదాస్




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 26)

గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్‌గా డి వెంకటదాస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాములపల్లి వెంకటసుబ్బయ్య , శ్రీకాంత్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# గొలగమూడి వెంకయ్య స్వామి ఆరాధన మహోత్సవాలు

### వైభవంగా వెంకయ్య స్వామి నగరోత్సవం

### చిన్ని కృష్ణ బృందం చే నామ సంకీర్తనం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)

ఒంగోలులోని స్థానిక సంతపేట వెంకయ్య స్వామి మందిరంలో భగవాన్ గొలగమూడి వెంకయ్య స్వామి 42వ ఆరాధన మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఆరు గంటలకు గొలగమూడి వెంకయ్య స్వామి మూలవిరాట్‌కు అర్చక స్వామి రాము శర్మ రుద్రాభిషేకం ఉదయం తొమ్మిది గంటలకు మందిరంలో విశేష దుని పూజ నిర్వహించారు. మధ్యాహ్నం పన్నెండు గంటలకు స్వామి వారి అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం నాలుగు గంటలకు వెంకయ్య స్వామికి ప్రత్యేక హారతి రాత్రి ఏడు గంటలకు పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం చక్కగా అలంకరించిన రథంపై గొలగమూడి వెంకయ్య స్వామిని సంతపేట ప్రకాశం భవనం ఏనుగు చెట్టు మీదుగా జిల్లా కోర్టు లాయర్ పేట సాయిబాబా మందిరం వరకు నగరోత్సవం నిర్వహించారు. ఈ నగర ఉత్సవంలో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గొలగమూడి వెంకయ్య స్వామి ఆశీస్సులు అందుకు న్నారు. ఆలయ నిర్వాహకులు ఆవుల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించారు.

# శ్రీ బలరామ జయంతి సందర్భంగా పశుపోషకులకు సన్మానం





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 24)

బలరామ జయంతి సందర్భంగా పశుపోషకులను ఘనంగా సన్మానించారు. శనివారం సాయంత్రం స్థానిక మార్కెట్ యార్డులో జరిగిన కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సనాతన సంప్రదాయంలో పశుపోషణకు అత్యధిక ప్రాధాన్యత ఉందన్నారు. ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు నాగభూషణ రెడ్డి మాట్లాడుతూ గోమాతను సకలదేవతా స్వరూపంగా పూజించడం భారతదేశం గొప్పతనమన్నారు. గోమాతలో మూడు పుణ్య నదులు అంతర్లీనంగా ఉంటాయని స్కందపురాణంలో చెప్పబడిందన్నారు. మార్కెట్ యార్డు ఆవరణలో ఉన్న గోవులు,వృషభ రాజములకు అరటి పండ్లు, ఆహారం అందజేశారు. కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ దేవాలయాల సమన్వయ కమిటీ అధ్యక్షులు చేరెడ్డి ఎర్రారెడ్డి, రమణ, శివపురం మురళి, వాడకట్టు శ్రీహరి, పలువురు పాల్గొన్నారు.

# సర్కిల్ ఇన్స్పెక్టర్ ని కలిసిన దుగ్గిరెడ్డి



(షణ్ముక వెలుగు, పామూరు, ఆగస్టు 24)

పామూరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భీమా నాయక్ శనివారం ఇనిమెర్ల మాజీ సర్పంచ్ దుగ్గి రెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా సిఐ భీమా నాయకులు ఘనంగా సన్మానించారు.

# అంబరాన్ని అంటిన కృష్ణాష్టమి సంబరాలు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)

స్థానిక ఆల్ఫా హైస్కూల్లో నిర్వహించిన ముందస్తు కృష్ణాష్టమి సంబరాల్లో విద్యార్థులు గోపికలు, కృష్ణుని వేషధారణతో అలంకరించుకొని కృష్ణుని చెలిపి చేష్టలతో అందరినీ అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ బరిగే ఏడుకొండలు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కెల్లంపల్లి నజీర్ ఇంచార్జి శశికళ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆంధ్ర కేసరి యూనివర్శిటీ సిడీసి డీన్‌గా డాక్టర్ సోమ శేఖర్

## నియామక పత్రాలు అందజేసిన విసి ప్రొఫెసర్ మూర్తి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)

ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ (సి.డి.సి) డీన్‌గా ఏ.కే.యూ.హిస్టరీ డిపార్టుమెంటులో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జి. సోమ శేఖరను నియమిస్తూ ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఉప కులపతి ఆదేశానుసారంగా ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు నూతనంగా సి.డి.సి.డీన్‌గా నియమించబడిన డాక్టర్ సోమ శేఖరకు నియామకపు ఉత్తర్వులు ఇచ్చారు. శనివారం సాయింత్రం వి.సి.ఛాంబర్ నందు డాక్టర్ సోమ శేఖర వి.సి.ప్రొఫెసర్ మూర్తి చేతుల మీదుగా నియమకపు పత్రాన్ని డాక్టర్ సోమ శేఖర కు అందజేశారు. ఇప్పటి వరకూ సి.డి.సి.డీన్‌గా వ్యవహరించిన డాక్టర్ డి.వెంక టేశ్వర రెడ్డిని వెంటనే డాక్టర్ సోమ శేఖరకు బాధ్యతలు అప్పగించాలని వి.సి.ప్రొఫెసర్ మూర్తి తన ఆదేశాలలో పేర్కొన్నారు. నూతనంగా సి.డి.సి.డీన్‌గా నియనింప బడిన డాక్టర్ సోమ శేఖర ప్రస్తుతం ఆంధ్ర కేసరి యూనివర్శిటీలో డైరెక్టరెట్ ఆఫ్ అడ్మిషన్స్ (డి.ఓ.ఏ)గా పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు పాల్గొన్నారు.



షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


# శ్రీ వెంకయ్య స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 24)**

గొలగమూడి క్షేత్రంలో భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారి 42వ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. సోమిరెడ్డి దంపతులకు ఆలయ ఈఓ బాలసుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులుసంప్రదాయ స్వాగతం పలికారు. శ్రీ వెంకయ్య స్వామి వారిని దర్శించుకునిసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి దర్శనం అనంతరం సోమిరెడ్డి పూజలు జరిపి రథోత్సవాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ శ్రీ వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాల్లో పట్టువస్త్రాలు సమర్పించే మహాద్భాగ్యం కలిగినందుకు ఆనందంగా ఉందని భగవాన్ వెంకయ్య స్వామి, ఆంజనేయ స్వామి ఆశీస్సులతో పాటు సకల దేవతల దీవెనలు, ప్రజల అండదండలతో ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించానని తెలిపారు. నామినేషన్ దాఖలు సమయంలో వెంకయ్య స్వామిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నానని, శ్రీ స్వామి వారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానని తెలిపారు.

## ఉలవపాడు శ్రీ సాయి ఒలంపియాడ్ హై స్కూల్లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 24)**

మండల కేంద్రమైన ఉలవపాడు శ్రీ సాయి ఒలంపియాడ్ హై స్కూల్ నందు శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, గోపిక వేషాలతో అలరించారు. విద్యార్థులచే ఉట్టి కొట్టే కార్యక్రమం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కేశవరపు వెంకట శేషమ్మ మాట్లాడుతూ సృష్టికర్త అయిన మహావిష్ణువు బ్రహ్మాండాన్ని ఉద్ధరించడానికి ఎనిమిదవ అవతారంగా జన్మించిన కృష్ణ జన్మాష్టమినే కృష్ణాష్టమిగా పిలుచుకుంటామని తెలిపారు. విద్యార్థులు భగవద్గీత లోని శ్లోకాలని పట్టిస్తూ వాటి అర్థాన్ని పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎల్ మౌనిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధనుంజయం పుస్తకావిష్కరణ చేసిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 24)**

కనిగిరి సాయి సిద్ధార్థ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ మర్రి ధనుంజయుడు జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకం ధనుంజయంను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ అందరికీ సుపరిచితులైన డాక్టర్ మర్రి ధనుంజయుడు తన జీవిత చరిత్రను తానే స్వయంగా రచించుకోవడం అభినందనీ యమన్నారు. తొలుత పదో తరగతి ఫెయిల్ అవ్వడం అనంతరం ఆయన జీవితంలోని అనేక మలుపుల తర్వాత మంచి డాక్టర్‌గా ఎలా అయ్యారు అనే అంశాలన్నీ ధనుంజయం పుస్తకంలో పొందుపరిచారన్నారు. వారి చరిత్రను తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ చదవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని డాక్టర్ మర్రి ధనుంజయుడు దంపతులు ఘనంగా సన్మానించారు.




## హెచ్ఐవి సుఖ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

**(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 24)**

హెచ్ఐవి, సుఖ వ్యాధులు వాటి రుగ్మతల వలన వచ్చే నష్టాలను తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తూ కంభం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు హాండ్స్ ఆఫ్ కంప్రెషన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన అవగాహన సదస్సు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రాజెక్టు మేనేజరు కటికల విజయకుమారి హెచ్ఐవి మీకు తెలుసా..? అనే కార్యక్రమం ద్వారా హెచ్ ఐ వి ఎలా వస్తుంది ఎలా రాదు వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి హెచ్ఐవికి ఎలాంటి లక్షణాలు ఉంటాయి అనే విషయాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్రాజెక్టు ఎన్ఎం విజయ కుమారి సుఖ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. హెచ్ఐవి వ్యాధి అంటుకునే వ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని ఈ వ్యాధికి చికిత్స లేదు నివారణ మాత్రమే మార్గమని తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు హెచ్ఎం అమూల్య, టీచర్స్ పాల్గొన్నారు. హెచ్ఓసి సిబ్బంది, కె ప్రసన్న భవాని, రిబ్కా, ఏఎన్ఎం పాల్గొన్నారు.




## టీచర్స్ విభాగంరాష్ట్ర అధ్యక్షులుగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 24)**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శనివారం పలు విభాగాలకు రాష్ట్ర అధ్యక్షులను ప్రకటించారు. అందులో ఏపీ వైసీపీ ప్రభుత్వ టీచర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి ఉపాధ్యాయులు, అధ్యాపకులు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ టిఏ రాష్ట్ర ఉపాధ్యాయ అధ్యక్ష బాధ్యతల అప్పగించడం ఎంతో సంతోషకరమన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పని చేస్తానని తెలిపారు. టీచర్లు, లెక్చరర్లు అందరితో కలిసి పనిచేస్తానని అన్నారు. ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యల పరిష్కార దిశగా పోరాటం సాగిస్తానని తెలిపారు.

## అంగన్‌వాడీ సెంటర్ 45లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి ఆగస్టు 24)**

స్థానిక సాయిబాబా మందిర్ ఏరియా నందు అంగన్‌వాడీ స్కూల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు,గోపిక, చిన్ని కృషుని వేషధారణలతో అలంకరించారు. పిల్లలతోటి ఆటపాట కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త జేబీనా సుల్తానా, ఆయాలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సెయింట్ మార్క్ స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 24)**

ఈ నెల 26వ తేదీన శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని స్థానిక సెయింట్ మార్క్స్ స్కూల్ నందు జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అంద రినీ అలరించాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెయింట్ మార్క్ స్కూల్ అధినేత యం. జయకుమార్ గారు పిల్లను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీకృష్ణుని జననం జీవితం అనేక కష్టాలతో ప్రారంభమైనదని అని, ఆయన ఏనాడూ బాధపడకుండా తోటి వారిని సంతోషంగా ఉంచాడని ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఎన్ని అవాంతరాలు ఎదురైన లక్ష్యం సాధించడంలో వెనకాడవద్దని సందేశం ఇచ్చారు.

## కలకత్తా హత్యాకాండకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 24)**

మహిళలకు భద్రత పెంచాలని, వారి హక్కులను కాపాడాలని, పనిచేసే చోటే కార్యాలయాలలో భద్రత పెంచాలని, టి.రమణ రెడ్డి అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన జూనియర్ డాక్టర్ పై హత్యాకాండను ఖండిస్తూ కనిగిరి డివిజన్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన శనివారం సాయంత్రం కనిగిరి యుటిఎఫ్ కార్యాలయం నుండి ప్రారంభమై పట్టణ వీధులలో ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలో విద్యార్థులు, కనిగిరి, వెలిగండ్ల, హెచ్ఎం పాడు, పిసిపల్లి మండలాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు మాలకొండ రెడ్డి, కృష్ణమూర్తి, కాజా రహమతుల్లా, ఎం రాము, నరసింహం, మల్లికార్జున, జీవీ సుబ్బరత్నం, కల్పన, స్వప్న, బషీర్నేశా, ఉమామహేశ్వరి, నాలుగు మండలాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ రాజ్యసభ సభ్యులు టీజి వెంకటేష్‌ను కలసిన బీజేపీ నేతలు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 24)**

మాజీ రాజ్య సభ సభ్యులు టీజి వెంకటేష్‌ను కర్నూల్ మౌర్య హోటల్‌లో మర్యాదపూర్వరంగా కలివరు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ ఉపాధ్యక్షులు ఏంవీ రమణలు కలిశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# కంభాలపాడులో ఘనంగా కందుల విగ్నేష్ జన్మదిన వేడుకలు




(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)

కంభాలపాడులో మార్కాపురం ఎమ్మెల్యే తనయుడు కందుల విగ్నేష్ జన్మదిన సందర్భంగా విగ్నేష్‌కి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. శ్రీ అంకాలమ్మ దేవస్థానం చేరుకున్న కందుల విగ్నేష్‌కు తెలుగుదేశం నాయకులు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు ఎదురు వెళ్లి.... ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి.... ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ "బెల్లంకొండ" మాట్లాడుతూ.. కందుల విగ్నేష్ తన తండ్రి అడుగుజాడల్లో నడిచి, నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలన్నారు. చిరంజీవి విఙ్నేష్ కి భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, మనస్ఫూర్తిగా అమ్మవారిని ప్రార్థించారు. దేవస్థాన ప్రాంగణంలో భారీ బర్త్ డే కేక్ ఏర్పాటు చేసి విగ్నేష్ చేతుల మీదుగా కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం



పార్టీ నాయకులు ఎక్స్ ఎంపీటీసీ డాక్టర్ ఇమాంసా, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు వరికుంట్ల అనిల్ (పండు ) కాటూరి శ్రీను, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కల్లూరి రవికుమార్ రెడ్డి, డాక్టర్ నారపు శెట్టి నాయుడు, కల్లూరి లక్ష్మీ కుమారి, నారపుశెట్టి ఝాన్సీ ప్రియా నాయుడు, నేలటూరి డిబ్బారెడ్డి, కల్లూరి భాస్కర్ రెడ్డి, సలగాల రామయ్య, యజమాని చెన్నకేశవులు, భార్గవ నాయుడు, యుద్ధం మహేష్, కల్లూరి మన్మోహన్ తదితరులు కందుల విగ్నేష్ బర్త్ డే పూజా కార్యక్రమంలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విగ్నేష్ తన జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న బిట్స్ విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ




(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)

పొదిలి నగర పంచాయితీలో పనిచేసున్న 92 మంది పారిశుధ్య కార్మికులకు మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతుల మీదుగా దుస్తులు పంపిణి చేశారు. కార్మికుల అందవలసిన సౌకర్యాలు గత ప్రభుత్వం అమలు చేయక ఏళ్ల తరబడి కార్మికులు వేచిచూడటం జరిగింది. కార్మికులు పారిశుద్యం శుభ్రం చేస్తు దుర్గంధాల నుంచి ప్రజలను కాపాడుతూ విశిష్ట సేవలు అందిస్తున్నరని ఎమ్మెల్యే కొనియాడారు. కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్మికులకు మార్కాపురంలో దుస్తులు ఇతర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మంత్రి గొట్టిపాటి పరామర్శ




(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 24)

కొరిశపాడు మండలం రావినూతల గ్రామంలో చప్పిడి హనుమంతరావు సతీమణి లలితమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రావినూతల గ్రామంలోనే కొండ్రు కాంతారావు సతీమణి ఇటీవల కాలం చేయగా శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు.

## వివాహ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి శిద్దా




(షణ్ముఖ వెలుగు, తాళ్లూరు, ఆగస్టు 24)

తాళ్ళూరు మండలం వెలుగువారిపాలెం గ్రామంలోని వెలుగు వెంకట్రావు, సుభాషిణిల కుమార్తె హర్షిణి వివాహం సందర్భంగా శని వారం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పుష్పగుచ్ఛం అందజేసి ముం దస్తు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెలుగు వెంకట్రావు ధర్మపత్ని సుభాషిణి శిద్దా రాఘవరావుని శాలువాతో సత్కరించారు.

## వెంకట రమణ కేబుల్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యేలు, ఎంపీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)

ఒంగోలు నగరంలో 22వ డివిజన్ నందు వెంకట రమణ కేబుల్ కార్యాలయన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు , పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎస్.ఎన్ పాడు శాసనసభ్యులు బి.యన్ విజయ్ కుమార్, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ ప్రారంభించారు. వారి వెంట నగర మేయర్ గంగాడ సుజాత, డి. న్యూస్ దినదిన అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, కార్పొరేటర్ చింతపల్లి గోపి, తదితర కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లకు రూ.50 వేలను వితరణగా అందజేసిన బుర్రా వెంకటేశ్వర్లు గౌడ్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 24)

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పిలుపుమేరకు సీనియర్ నేత బుర్రా వెంకటేశ్వర్లు గౌడ్ అన్న క్యాంటీన్లకు సంబంధించి 50వేల రూపాయలను వితరణగా అందజేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఈ మేరకు 50 వేల రూపాయల చెక్కును కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా బుర్రా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపుమేరకు తన వంతు సహాయంగా అన్న క్యాంటీన్లకు ఈ 50వేల రూపాయలను అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అచ్చాల వివాహ వేడుకల్లో పాల్గొన్న దద్దాల

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 24)

కనిగిరి మునిసిపాలిటీలోని కొత్తూరులో అచ్చాల వివాహ వేడుకల్లో వైసీపీ ఇంఛార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అచ్చులా శ్రీనివాసరెడ్డి, ఆచ్ఛులా అంజిరెడ్డి,మున్సిపల్ చైర్మన్ గఫూర్, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి,వెలిగండ్ల జెడ్పీటీసీ సభ్యురాలు గుంటక తిరుపతిరెడ్డి, గొబ్బిళ శ్రీను, సంగటి మహేంద్రరెడ్డి, తమ్మినేని రమణారెడ్డి, యలకృష్ణారెడ్డి, కెవి సుబ్బారెడ్డి, సైకం ఏడుకొండలు, ఇతరులు ఉన్నారు.



## చిలంకూరు నారాయణరావు కుమార్తె వివాహ వేడుకల్లో వధూవరులను ఆశీర్వదించిన మంత్రి స్వామి



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, ఆగస్టు 24)

మండలంలోని చిలంకూరు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అరెతోటి నారాయణరావు కుమార్తె వివాహ వేడుకలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొని వధూవరులను అశ్వీరదించారు. మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చేరెడ్డి నరసారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు రేగుల వీరనారాయణ, మాకినేని శ్రీను తదితరులు ఉన్నారు.

# 38వ రోజు అన్నదానం అందించిన కొల్లా హనుమంతరావు కుటుంబ సభ్యులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)
ఒంగోలు నగరంలోని డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రంలో 38వ రోజు కొల్లా రంగనాయకమ్మ జ్ఞాపకార్థంగా కుమారుడు, కోడలు, కొల్ల హనుమంతరావు, భార్య అరుణకుమారి పేదలకు శనివారం అన్నదానం నిర్వహించారు, ఎంతో రుచికరమైన వంటకాలతో అన్న సంతర్పణ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆలోచన ఆదర్శాలతో ముందుకు జనసేన పార్టీ జిల్లా కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్ ముందుకు వెళ్తున్నారని, డొక్కా సీతమ్మ ఉచిత అన్నదాన గత 37 రోజుల నుండి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంకు మేము సైతం అంటూ ముందుకు వచ్చి సహాయాన్ని అందిస్తున్న దాతలకు, అలాగే ఈరోజు సహాయాన్ని మించి అన్నదానం నిర్వహించిన కొల్ల హనుమంతరావు మాట్లాడుతూ మా తల్లి జ్ఞాపకార్థంగా డొక్కా సీతమ్మ కేంద్రంలో పేదలకు అన్నదానం, కుటుంబ సభ్యులతో కలిసి చేయడం చాలా ఆనందంగా ఉందనీ పేదలు కడుపు నిండుటకు జడ బాల నాగేంద్ర ఈ కార్యక్రమాన్ని నిర్ణయించి జరపడాన్ని సంతోషిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వాములు చేసి అవకాశాన్ని కల్పించిన బాల నాగేంద్ర యాదవ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ముందు ముందు మా సహాయ, సహకారాలు అందిస్తామని జడాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# రామాయపట్నం జెడ్పీ హై స్కూల్లో విద్యార్థులకు హెచ్ఐవీ పై అవగాహన సదస్సు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 24)
మండల పరిధిలోని రామాయపట్నం గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శనివారం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం వారి అధ్యర్యంలో స్కూల్ విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్, క్షయ వ్యాధి, రక్తదానం మొదలగు వాటిపై అవగాహన కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతిఒక్కరు వ్యాధులకు గురికాడుదని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వేక్తిగతి పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. స్థానిక లింక్ వర్కర్ వీరమల్లు రవీంద్ర మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్ అంటువ్యాధి కాదు అని అంటించుకోను వ్యాధి అని ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి నాలుగు మార్గాల ద్వారా వ్యాప్తి చెడుతుందన్నారు. ఎయిడ్స్ జీవిస్తున్న వారి పట్ల సమాజంలో వివక్షత , చిన్నచూపు తగదు అని ప్రతి ఒక్కరు అలాంటివారికి సహాయ, సహకారాలు అందించాలని ఎయిడ్స్ తో జీవిస్తున్న వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఉచితంగా ఏఆర్‌టీ మందులు ప్రతి నెల ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లుకు గురికాకుండా మంచిమార్గంలో ఉన్నంత స్థాయిలో ఉండాలని లింక్ వర్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ తర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు లింక్ వర్కర్ వీరమల్లు రవీంద్ర పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువ పూడికతీత పనులు ప్రారంభం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 24)
నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్, ఇస్కాన్ సిటీ దగ్గర కాలువ పూడికతీత పనులను శనివారం టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పర్యవేక్షించారు. నెల్లూరు నగర కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కాలువ పూడికతీత పనులను మంజూరు చేయించారని తెలిపారు. నిరంతరం కాలువ పూడికతీత పనులను పర్యవేక్షించాల్సిన బాధ్యత స్థానిక నాయకులపై కూడా ఉంద అని .రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుగానే డ్రైనేజీ కాలువ పూడికతీతలు తీస్తున్నారని నగర ప్రజలకు వర్షాకాలంలో ఇబ్బంది లేకుండా డ్రైనేజీ కాలువల్లో పూడికతీతల పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జి కంటే సాయిబాబా, టీడీపీ నాయకులు దారా మల్లి, ఖాదర్ బాషా, అన్నంగి రమణయ్య, పోతురాజు రవి, అల్లం లక్ష్మి, పిచ్చిరెడ్డి, గంటా డేవిడ్, నవీన్, రవీంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విష్ణు, శ్రీనయ్య, రాంబాబు, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి సమస్యల పరిష్కార వేదిక జనవాణి నెల్లూరులో ప్రారంభం




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 24)
తమ సమస్యలు తీర్చగలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ ఒకరే అది జనసేన పార్టీ అని నమ్మిన ప్రజలు అనేక సమస్యల రీత్యా జనసేన నాయకులను సంప్రదిస్తున్న తరుణంలో ఈ రోజున జనసేన జిల్లా కార్యాలయం, గోమతి నగర్‌లో జనవాణి కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో మొదటి అర్జీగా అబైడ్డింగ్ హోప్ చర్చ్ నిర్వాహకులు టైటస్ నిర్మల్ కుమార్ గత మూడు సంవత్స రాలుగా మందులు వాడే వ్యాదిగ్రస్తులైన ప్రజలకు న్యూట్రిషన్ ఫుడ్ టార్గెట్ సివిల్ సప్లై కింద సప్లై చేయవలసిందిగా అందించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా ప్రజల సమస్యలను తీర్చే విధంగా ప్రారంభించబడిన జనవాణి కార్యక్రమం విశేష ఆదరణ పొంది తిరుగులేని విజయాన్ని ప్రజల అందించారు. జనసేన పార్టీ జిల్లా పర్యవేక్షకులు కాంఫ్లిక్ట్ మేనేజ్మెంట్ హెడ్, జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ సూచనలు నేటి నుంచి ప్రతి బుధవారం శనివారం జనసేన పార్టీ జిల్లా కార్యాలయం గోమతి నగర్‌లో జనవాణి కార్యక్రమం నిర్వహిం చబడు తుంది. జనసేన నాయకులతో పాటు, రిటైర్డ్ రెవన్యూ, పోలీసు, బ్యాంకు, ఇర్రిగేషన్ తదితర సాఖల అధికారులు పాల్గొంటారు. ప్రజల ఈ అవకాశంను వారి సమస్యల పరిష్కరించుకునేందుకు వినియోగించుకోవాలని మనవి.




# పశువులను గోశాలకు తరలింపు



(షణ్ముక వెలుగు, నెల్లూరు, ఆగస్టు 24)
రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సూచనల మేరకు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ఆదేశముల మేరకు నగర వీధులలో సంచరిస్తున్న పశువులను తరలించు ప్రక్రియలో భాగంగా రెండో రోజు ఈ నెల 24వ తేదీ శనివారం వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్ ఆధ్వర్యంలో రెండు టీములు కొత్తూరు, పద్మావతి సెంటర్, ఎస్పీ ఆఫీసు, కలెక్టర్ ఆఫీస్ వద్ద రోడ్లపై సంచరిస్తున్న 12 పశువులను కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డు గోశాలకు తరలించారు.

# ఘనంగా కందుల విగ్నేష్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, ఆగస్టు 24)
మైనార్టీ నాయకులు షేక్ రసూల్, షేక్ యాసిన్, షేక్ షబ్బీర్, తానికొండ వెంకట్రావు ఆధ్వర్యంలో స్థానిక చిన్న బస్టాండ్ సెంటర్లోని పంచాయతీ కార్యాలయంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు యువ నాయకులు కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల విగ్నేష్ రెడ్డి భారీ జన్మదిన కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం పంచాయతీ కార్మికులకు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీ రావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కందుల విగ్నేష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మార్కాపురంలోని ఆయన స్వగృహం వద్ద భారీ ఏర్పాట్లతో సిద్ధం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం అర్థరాత్రి వారి ఇంటికి చేరుకున్న పొదిలి పట్టణంలోని కీర్తి మెడికల్స్ బ్రదర్స్ గొంట్ల సాయి, గొంట్ల రవికుమార్‌లు విగ్నేష్‌రెడ్డి చేత కేక్ కటింగ్ చేయించి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





# నారాయణ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 24)
మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని స్థానిక నారాయణ స్కూల్ నందు ఘనంగా ముందస్తు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి పండుగలు మనం సంప్రదాయాలు, పండుగలు, ఐక్యతకు ప్రతీకగా ఉంటాయని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు సందడి చేశారు. రాధా కృష్ణ గోపికల వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి, ఏజీయం లక్షణ్ రెడ్డి, భద్రరెడ్డి, గౌసియ, హుస్సేన్ ,రిహానీ,స్కూల్ ఇన్చార్జి లు ఆంజనేయులు , ఉదయలక్ష్మి సునీత, పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివ కిరణ్ రాజు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.






# శ్రీ రాధాకృష్ణుల కల్యాణ మహోత్సవానికి బైరెడ్డి, దారపనేనికి ఆహ్వానం



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 24)
మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయితీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో శ్రీ ఆవుదేవర , శ్రీ రాధాకృష్ణ దేవాలయంలో కృష్ణాష్టమి సందర్భంగా రాధాకృష్ణుల కళ్యాణ మహోత్సవం సోమవారం నిర్వహిస్తున్న నేపథ్యంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య, బాలాజీ జ్యువెలర్స్ ప్రొప్రైటర్ గుత్తి వెంకటరాజాలకు శనివారం దార పనేని క్యాంపు కార్యాలయంలో శ్రీ ఆవుదేవర మరియు శ్రీ రాధాకృష్ణ దేవాలయం నిర్వహణ కమిటీ తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చెనికల కొండయ్య (పెద్దాయన) కొండల్ రావు, శివకృష్ణ, సురేష్, మనోజ్, మల్లికార్జున, ప్రభాకర్, మహేంద్ర, బొడ్డు కళ్యాణ్ ఆహ్వాన పత్రిక అందజేశారు.